


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 196 బుధవారం 27-08-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only



## సెప్టెంబరు 7న చంద్ర గ్రహణం...
# టీటీడీ కీలక ప్రకటన

- సెప్టెంబరు 7న చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూసివేత
- దాదాపు 12 గంటల పాటు నిలిచిపోనున్న స్వామివారి దర్శనం
- పలు ఆర్జిత సేవలను రద్దు చేసిన టీటీడీ అన్నప్రసాదం వితరణకు తాత్కాలిక విరామం
- భక్తుల కోసం 30,000 పులిహోర ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు
- సెప్టెంబరు 8 ఉదయం 6 గంటల నుంచి తిరిగి దర్శనాలు

2లో



2లో

## తెలంగాణకు హెచ్చరిక... నాలుగు రోజుల పాటు
# భారీ నుంచి అతి భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- నేడు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- రేపు ఏడు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరిక
- అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

# రొటీన్ సమావేశాలు వద్దు..

## - ప్రజల కోసం పని చేయండి

అమరావతి : కేవలం సమావేశాలు నిర్వహించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని... బ్యాంకులు తమ నిర్ణయాలను ప్రజలు, రైతులు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో మాట్లాడుతూ, బ్యాంకర్లు తమ పనితీరును మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే సగం కాలం గడిచిపోయిందని, ఈ సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన బ్యాంకులు సీజన్ చివరిలో రుణాలు మంజూరు చేస్తే ప్రయోజనం ఉండదని చంద్రబాబు అన్నారు. "రైతులకు అవసరమైనప్పుడు రుణాలు, ఇతర ఇన్‌పుట్లు అందించాలి. కాలం దాటిపోయాక ఇచ్చే రుణాలతో వారికి ఉపయోగం శూన్యం" అని ఆయన చెప్పారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకులు కూడా కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని, నూతన సంస్కరణలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



2

- బ్యాంకర్ల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి
- సీజన్ చివర్లో రైతులకు రుణాలిస్తే ఏం ప్రయోజనమని ప్రశ్న
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని హితవు



## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..
# ఇక మనమే గ్లోబల్ హబ్

2లో

- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం
- 100 దేశాలకు 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులు ప్రారంభం
- క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్న ప్రధాని భారత్‌లో బ్యాటరీల తయారీ కోసం మూడు జపాన్ కంపెనీల భాగస్వామ్యం
- పెట్టుబడుల కోసం రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని మోదీ పిలుపు సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలపై ఇకపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్న ప్రధాని



2లో

## విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళుతున్నారా?..
# ఇకపై ఈ రూల్స్ పాటించాల్సిందే!

- విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తులకు కొత్త నిబంధనలు
- సెప్టెంబర్ 27 నుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి
- సంప్రదాయ దుస్తులు ధరించిన వారికే అమ్మవారి దర్శనం
- ఆలయ ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లపై పూర్తి నిషేధం
- భక్తులతో పాటు ఆలయ సిబ్బందికి కూడా వర్తించనున్న రూల్స్
- ఆలయ పవిత్రతను కాపాడేందుకే ఈ నిర్ణయం

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు:
# పాకిస్థాన్‌కు సీడీఎస్ పరోక్ష హెచ్చరిక

- ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేసిన సీడీఎస్
- శాంతిని కోరుకోవడాన్ని బలహీనతగా చూడొద్దని పరోక్ష హెచ్చరిక
- శక్తి లేని శాంతి కేవలం ఒక ఊహ మాత్రమేనని వ్యాఖ్య
- భవిష్యత్ యుద్ధాల స్వరూపాన్ని నిర్దేశించే నాలుగు కీలక అంశాల ప్రస్తావన
- వికసిత భారత్ కోసం ఆత్మనిర్భరత అవసరమని ఉద్ఘాటన
- ఆర్మీ వార్ కాలేజీలో 'రణ్ సంవాద్' సదస్సులో ప్రసంగం



2లో



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

బుధవారం 27 ఆగష్టు 2025

## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..

# ఇక మనమే గ్లోబల్ హబ్

**న్యూఢిల్లీ:** ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు. భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.
గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# రొటీన్ సమావేశాలు వద్దు..

దేశ ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా వంటి దేశాలకు సవాలు విసిరేలా ఎదుగుతోందని, ఈ అభివృద్ధిలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కీలక పాత్ర పోషించాలన్నారు. సంపద సృష్టితో పాటు పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. 2047 నాటికి భారత్‌ను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలన్న లక్ష్యంలో భాగంగా బ్యాంకులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, గ్రామీణ బ్యాంకింగ్ సేవలపై సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌కు గానూ రూ.1,80,540 కోట్ల రుణ లక్ష్యం కాగా, జూన్ నాటికి రూ.94,666 కోట్లు మంజూరు చేసినట్లు బ్యాంకర్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.5,937 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు. వీటితో పాటు విద్యా రంగానికి రూ.252 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.1,146 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

**ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ఉద్యోగుల చిరకాల స్వప్నం నెరవేరింది. ఎంతోకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు.
ప్రభుత్వ తాజా నిర్ణయంతో సంస్థలో పనిచేస్తున్న దాదాపు 3,000 మంది అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు లభించనున్నాయి. ఈ నిర్ణయంతో డ్రైవర్లు, కండక్టర్ల నుంచి మొదలుకొని గ్యారేజీ సిబ్బంది, సూపర్‌వైజర్ల వరకు వివిధ కేడర్లలో అర్హులైన సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది. చాలా ఏళ్లుగా పదోన్నతులు లేక ఒకే హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది ఎంతో ఊరటనిచ్చే అంశమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ నిర్ణయం తమ కుటుంబాల్లో సంతోషాన్ని నింపిందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పదోన్నతులకు పచ్చజెండా ఊపడంపై ఉద్యోగ సంఘాల నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ), ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్రౌన్ రైస్‌ను రోజులో అసలు ఏ సమయంలో తింటే మంచిది..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

ఆరోగ్యం పట్ల ప్రస్తుతం చాలా మందికి శ్రద్ధ పెరిగింది. అందుకనే అధిక శాతం మంది ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ముఖ్యంగా రోజూ తినే తెల్ల అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్ తినడం ఎక్కువైంది. ఒకప్పుడు మన పూర్వీకులు, పెద్దలు బ్రౌన్ రైస్‌నే అధికంగా తినేవారు. అందుకనే వారు అన్నేళ్ల పాటు ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా జీవించారు. కానీ ఇప్పుడు చిన్న వయస్సులోనే హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయి. ఇలా రోగాల బారిన పడకుండా ఉండాలంటే అందుకు బ్రౌన్ రైస్ ఎంతగానో దోహదం చేస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. తెల్ల అన్నం తినడం కన్నా కూడా బ్రౌన్ రైస్‌ను తింటేనే అధికంగా పోషకాలు లభిస్తాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది.



**బరువు తగ్గేందుకు..**

బ్రౌన్ రైస్‌లో ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది.
బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఉండడం, తక్కువ గ్లైసీమిక ఇండెక్స్ విలువ ఉండడం కారణంగా ఈ రైస్‌ను తింటే పిండి పదార్థాలు నెమ్మదిగా రక్తంలో గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో ఆహారం తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారు తెల్ల అన్నంకు బదులుగా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో ఉపయోగం ఉంటుంది. బ్రౌన్ రైస్‌ను తింటే అందులో ఉండే మెగ్నిషియం, సెలీనియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్, థైరాయిడ్ ఉన్నవారికి..**

సాధారణ వైట్ రైస్ కన్నా బ్రౌన్ రైస్‌లో విటమిన్లు, మినరల్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఈ రైస్‌లో అధికంగా ఉండే మెగ్నిషియం మన శరీరంలో 300కు పైగా జీవ రసాయనిక క్రియలను నిర్వహిస్తుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కండరాలను ప్రశాంతంగా మారేలా చేస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఉండే సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథిని ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక థైరాయిడ్ ఉన్నవారు బ్రౌన్ రైస్‌ను రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. బ్రౌన్ రైస్‌లో అనేక రకాల బి విటమిన్లు సైతం అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా ఉండేలా చేస్తాయి.

**ఏ సమయంలో తినాలి..?**

బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయనే విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ రైస్‌ను ఎంత మోతాదులో తినాలి, రోజులో ఏ సమయంలో తినాలి.. అని చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారంటే.. బ్రౌన్ రైస్‌ను మధ్యాహ్నం లంచ్ సమయంలో తింటే మంచిది. ఈ రైస్‌లో సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్ ఉంటాయి. కనుక ఈ రైస్‌ను రాత్రి పూట తింటే త్వరగా జీర్ణం కాదు. జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. కాబట్టి బ్రౌన్ రైస్‌ను మధ్యాహ్నం తినాలి. ఉదయం 1 నుంచి 2 గంటలపాటు వ్యాయామం లేదా శారీరక శ్రమ చేయాలని అనుకునేవారు ఆ పని చేయడానికి 1 గంట ముందు బ్రౌన్ రైస్ తినవచ్చు. దీంతో శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. చురుగ్గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. నీరసం, అలసట ఉండవు. ఇలా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

## ఫూల్ మఖనాలు అందించే లాభాలు అన్నీ ఇన్నీ కావు.. ఎలా తినాలంటే..?



చూసేందుకు తెలుపు రంగులో పైన నల్లని మచ్చలను కలిగి ఉండే తామర విత్తనాలను మీరు గమనించే ఉంటారు. సూపర్ మార్కెట్లలో సరుకులను ఉంచే చోట ఇవి కనిపిస్తాయి. వీటినే ఫూల్ మఖనా అని కూడా పిలుస్తారు. చాలా మందికి ఈ విత్తనాల గురించి అసలు తెలిసి కూడా ఉండదు. తామర విత్తనాలతో వీటిని తయారు చేస్తారు. వీటనే ఫాక్స్ నట్స్ లేదా లోటస్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. భారత్‌తోపాటు ఆసియా దేశాల వాసులు ఈ విత్తనాలను అధికంగా వాడుతుంటారు. అయితే ఈ విత్తనాలను చాలా మంది చూసే ఉంటారు. కానీ వీటి గురించి, ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి, వీటిని ఎలా తినాలి.. అన్న వివరాలు చాలా మందికి తెలియవు. పోషకాహార నిపుణులు ఇవే వివరాలను తెలియజేస్తున్నారు. వీటి గురించిన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**గుండె ఆరోగ్యానికి..**

ఫూల్ మఖనాలలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, పిండి పదార్థాలు, ఫైబర్, మెగ్నిషియం, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లను కూడా కలిగి ఉంటాయి. కనుక ఫూల్ మఖనాలను తింటే మనకు పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. ఈ విత్తనాల్లో మెగ్నిషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి హృదయ సంబంధిత వ్యవస్థకు మేలు చేస్తాయి. గుండె కొట్టుకునే వేగాన్ని నియంత్రిస్తాయి. బీపీని అదుపులో ఉంచుతాయి. పొటాషియం వల్ల శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు చాలా నెమ్మదిగా గ్లూకోజ్ గా మారి రక్తంలో కలుస్తాయి. దీంతో ఆహారం తిన్న తరువాత షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఫూల్ మఖనాలు తక్కువ క్యాలరీలను, అధిక మొత్తంలో ఫైబర్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారాన్ని తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఫూల్ మఖనాలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది.

**ఎలా తినాలి..?**

ఫూల్ మఖనాలు జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు చేస్తాయి. మలబద్దకాన్ని. అజీర్తిని తగ్గిస్తాయి. ఈ విత్తనాలను తింటే కిడ్నీలకు మేలు జరుగుతుంది. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉండదు. ఫూల్ మఖనాలలో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.
వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా ఈ విత్తనాలను తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఇక వీటిని పెనంపై కాస్త వేయించి నేరుగా అలాగే తినవచ్చు. లేదా కాస్త నెయ్యి, ఉప్పు, మిరియాల పొడి లేదా కారం, చాట్ మసాలా వంటివి వేసి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే బెల్లం లేదా పాలతోనూ కలిపి తీసుకోవచ్చు. ఫూల్ మఖనాలతో కూరలు కూడా చేసుకోవచ్చు. చపాతీలతో తింటే ఎంతో రుచిగా ఉంటాయి. ఇలా వీటితో ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

## సెప్టెంబరు 7న చంద్ర గ్రహణం...

# టీటీడీ కీలక ప్రకటన

**తిరుపతి :** తిరుమల వెళ్లే శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. సెప్టెంబరు 7న చంద్రగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయాన్ని దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. భక్తులు ఈ మార్పులను గమనించి తమ యాత్రను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.
వివరాల్లోకి వెళితే, సెప్టెంబరు 7న రాత్రి 9:50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై, అర్ధరాత్రి 1:31 (సెప్టెంబరు 8 ) గంటలకు ముగుస్తుంది. ఆలయ సంప్రదాయం ప్రకారం, గ్రహణానికి ఆరు గంటల ముందుగా ఆలయ తలుపులను మూసివేస్తారు. తిరిగి సెప్టెంబరు 8న ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరుస్తారు.
అనంతరం ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన వంటి సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. ఆ తర్వాత ఉదయం 6 గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. గ్రహణం కారణంగా సెప్టెంబరు 7న నిర్వహించే ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి అన్నప్రసాద వితరణను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తారు. తిరిగి సెప్టెంబరు 8వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి అన్నప్రసాద వితరణ యథావిధిగా కొనసాగుతుంది. అన్నప్రసాద వితరణ నిలిచిపోనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెప్టెంబరు 7వ తేదీ సాయంత్రం నుంచి సుమారు 30,000 పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయం ఎదురుగా ఉన్న వైభోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ-1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లతో పాటు శ్రీవారి సేవా సదన్ వద్ద ఈ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని వారు వివరించారు.

# తెలంగాణకు హెచ్చరిక... నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. కొన్ని జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ ఉదయం వాయవ్య బంగాళాఖాతం, ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. ఇది రానున్న రెండ్రోజుల్లో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణలో మంగళ, బుధవారాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తాయని అంచనా వేశారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం, ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తూర్పు తెలంగాణలోని జిల్లాల్లో కుండపోత వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.
ఇక రేపు ఖమ్మం, కొమురంభీం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని తెలిపింది. వీటితో పాటు ఆదిలాబాద్, హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన నివేదికలో స్పష్టం చేసింది.

# విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళుతున్నారా?.. ఇకపై ఈ రూల్స్ పాటించాల్సిందే!

**విజయవాడ :** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల కోసం ఆలయ అధికారులు కీలక నిబంధనలు జారీ చేశారు. ఆలయ పవిత్రతను కాపాడే లక్ష్యంతో సెప్టెంబర్ 27వ తేదీ నుంచి భక్తులకు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ అమలు చేయనున్నట్లు, అలాగే ఆలయంలోకి సెల్‌ఫోన్లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వీకే శీనా నాయక్ అధికారికంగా వెల్లడించారు.ఇటీవల కొందరు భక్తులు అసభ్యకరమైన దుస్తులతో ఆలయానికి వస్తున్నారని, మరికొందరు ఆలయ ప్రాంగణంలో వీడియోలు చిత్రీకరించి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆలయ అధికారుల దృష్టికి వచ్చింది. ఇలాంటి చర్యలు ఆలయ సంప్రదాయాలకు భంగం కలిగిస్తున్నాయని భావించిన యాజమాన్యం, కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సంప్రదాయ వస్త్రధారణలో లేని భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించబోమని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు భక్తులతో పాటు ఆలయ సిబ్బందికి కూడా వర్తిస్తాయి. విధుల్లో ఉండే ఉద్యోగులు సైతం సంప్రదాయ దుస్తులు ధరించడంతో పాటు తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డులను (ఐడీ కార్డులు) ధరించాలని ఆదేశించారు. ఇకపై ప్రోటోకాల్ దర్శనానికి వచ్చే ప్రముఖులు కూడా తమ సెల్‌ఫోన్లను ఆలయ కార్యాలయంలో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. స్కానింగ్ పాయింట్లు, టికెట్ కౌంటర్ల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేయనున్నట్లు పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు: పాకిస్థాన్‌కు సీడీఎస్ పరోక్ష హెచ్చరిక

"ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు, అది ఇప్పటికీ కొనసాగుతోంది" అని త్రివిధ దళాధిపతి (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ శాంతినే కోరుకుంటుందని, అయితే దానిని బలహీనతగా పొరబడకూడదని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని మౌలో ఆర్మీ వార్ కాలేజీలో మంగళవారం ప్రారంభమైన 'రణ్ సంవాద్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన ఆపరేషన్ పేరును ప్రస్తావిస్తూ పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు. ఈ సందర్భంగా జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, "భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపే నిలబడుతుంది. మేము శాంతిని ప్రేమించే వాళ్ళం. అయితే దానిని ఆసరాగా చేసుకుని మమ్మల్ని దెబ్బకొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదు" అని అన్నారు. గతంలో జరిగిన యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు.
భవిష్యత్తులో యుద్ధాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన విశ్లేషించారు. దీనిని ప్రభావితం చేసే నాలుగు ముఖ్యమైన అంశాలను ఆయన వివరించారు. "రాజకీయ లక్ష్యాలను సాధించడానికి చిన్నపాటి యుద్ధాలను ఉపయోగించే ధోరణి దేశాల మధ్య పెరిగింది. యుద్ధం, శాంతి మధ్య తేడా చెరిగిపోతోంది. ఒకప్పుడు యుద్ధాలు భూభాగం కోసం జరిగితే, ఇప్పుడు ప్రజల ప్రాణాలకు ఎక్కువ విలువ ఇస్తున్నారు. గతంలో శత్రువులకు కలిగించిన నష్టం ఆధారంగా విజయాన్ని అంచనా వేసేవారు. కానీ ఇప్పుడు, ఆపరేషన్ల వేగం, కచ్చితత్వంతో కూడిన దాడులు విజయాన్ని నిర్ధారిస్తున్నాయి" అని ఆయన తెలిపారు.
'వికసిత భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశం 'సశస్త్ర', 'సురక్షిత్', 'ఆత్మనిర్భర్'గా ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. కేవలం సాంకేతికతలోనే కాకుండా, ఆలోచనలు, ఆచరణలో కూడా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాయు, జల, భూతల మార్గాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి త్రివిధ దళాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు జరిగే ఈ 'రణ్ సంవాద్' సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించనున్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
బుధవారం 27 ఆగష్టు 2025

# ఎరువులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ వెంకట మురళి



బాపట్ల ఆగస్టు26( లక్ష్యం న్యూస్) ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, యాజలి, దుండివారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. రైతులకు అవసరమైనంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. కర్లపాలెం మండలం మన గ్రోమర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. దుకాణంలోకి వెళ్లి ఇప్పటివరకు వచ్చిన ఎరువులు, విక్రయాలపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలు, విక్రయాలు జరిగిన బిల్లులను ఆయన నిశితంగా పరిశీలించారు. యూరియా, డిఏపి కావాలని రైతుల నుంచి డిమాండ్ ఉందని చెప్పడంతో దుకాణానికి సంబంధించిన గోదామును కలెక్టర్ పరిశీలించారు. కర్లపాలెం మండలానికి విడుదలైన ఎరువులు, పురుగుమందులు, దుకాణంలో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు. 500 టన్నుల యూరియా అవసరం కాగా, 950 టన్నుల యూరియాను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతులకు అవసరమైనన్ని విత్తనాలు, యూరియా, డిఏపి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుల నుంచి కొనుగోలు చేస్తామని కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. తొలుత కర్లపాలెం నల్లమోతువారిపాలెంలోని ఎఫ్ సి ఐ గోదాములో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ ని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. బయ్యర్లు రైతుల పట్ల కఠినంగా వ్యవహరించరాదని, దయాహృదయం కలిగి ఉండాలని సూచించారు. రైతులకు నష్టం లేకుండా పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు.

మీరు విద్యార్థి దశలో ఎలా చదివారో... అలానే విద్యార్థులను ఇష్టంగా చదివించాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. యాజిలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించడంతోపాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన స్వయంగా తిని విద్యార్థులతో మాట్లాడారు. ఆ పాఠశాలలో 252 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా మధ్యాహ్న భోజన సమయంలో అక్కడకు చేరుకుని పరిశీలించారు. ప్రతిరోజు ఇలానే భోజనం పెడుతున్నారా, రుచిగా ఉంటుందా, నాణ్యతతోనే తయారు చేస్తున్నారా... అంటూ బాలికల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఉంటే ఫిర్యాదు పెట్టెలో మీ అర్జీని వేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠాలు బాగా చెబుతున్నారా మీకు అర్థమవుతుందా, మీకు అర్థమయ్యేలా విద్యా బోధన ఉంటుందా... అంటూ విద్యార్థినీలు ఎం రత్నశ్రీ, ధనలక్ష్మి నుంచి వివరాలు రాబట్టారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. మీరు బాగా చదివి ఉపాధ్యాయ వృత్తి లోకి ఎలా వచ్చారో అదే స్ఫూర్తితో విద్యార్థులను చదివించండి. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి, వారికి కెరియర్ గైడెన్స్ గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మీరు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

రైతు ఉత్పత్తి సహకార సంఘం పరిశీలన

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకాన్ని తగ్గించాలని కోరారు. రైతు ఉత్పత్తి సహకార సంఘం ఎరువుల కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆ సంఘం పరిధిలో సభ్యులుగా ఉన్న రైతుల సంఖ్య, కేటాయించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వివరాలపై ఆయన ఆరా తీశారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందరాదన్నారు. ముందుగానే సాగునీరు విడుదలవుతున్నందున పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ మార్క్ ఫెడ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు తెలిసేలా అన్ని గ్రామాలలో ప్రచారం చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరం మేరకు ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

స్వామిత్వ సర్వే సరిగా చేయండి.

స్వామిత్వ సర్వే పక్కాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో స్వామిత్వ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 211 గ్రామాలలో సర్వే జరుగుతుండగా సాంకేతిక యంత్రాల అవసరతను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సర్వే సిబ్బంది పనితీరు సరిగా లేదన్నారు. డ్రోన్ ద్వారా చేసిన సర్వే, మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేకు స్వల్ప తేడా ఉండడంపై ఆరా తీశారు. సాంకేతిక సమస్యలు, తేడాలు ఉండరాదని హెచ్చరించారు. అధికారులలో సమన్వయం కొరవడటంతో సర్వే జరుగుతున్నప్పటికీ సాంకేతిక సమస్యలు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా చూడాలని హెచ్చరించారు.

అంగన్వాడీ కేంద్రం పని తీరుపై అసహనం

అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య బోధన జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు. కర్లపాలెం మండలం కర్లపాలెం ఎంఎన్ రాజుపాలెంలోని కోడ్ నెంబర్-128 అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల గురించి వివరాలు అడిగారు. అంగన్వాడి కార్యకర్త, ఆయాలతోనూ ఆయన మాట్లాడారు. ఆట పాటలతో ఎలా విద్యా బోధన అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త అడిగిన ప్రశ్నలకు చిన్నారులు సరిగా స్పందించకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన చేయాలని హెచ్చరించారు.

ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, తదితరులు ఉన్నారు.

# ఉచిత మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ




తెనాలి ఆగస్ట్26(లక్ష్యం న్యూస్)ప్రతి ఏడాదివినాయక చవితి పండుగ నాడు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలని ఉచితంగా పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం చేపట్టిన ఉచిత వినాయకుని ప్రతిమలను పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వి. మహాలక్ష్మి పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని ప్రతిమలనే వాడాలని చెప్పారు. అలాగే రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం వినాయకుని ప్రతిమలను ఉచితంగా అందించి పేదవారి ఇంటిలో వినాయక చవితిని పండుగను సంతోషంగా జరుపుకునే విధంగా సహకరిస్తున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా గణేష్ నుని మట్టి ప్రతిమలను అందజేయటం జరిగిందని చెప్పారు. వినాయకుని ప్రతిమలతో పాటు పూజ పుస్తకంను కూడా అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఇదే విధంగాగంగానమ్మపేటలోని ఎం ఎం జ్యువెలర్స్, లక్ష్మీప్రియ జువెలర్స్ వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగాక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ క్లబ్ ద్వారా తాము చేపట్టే సేవా కార్యక్రమాలతో పాటు వినాయక చవితి పండుగ నాడు ప్రతి ఒక్కరు పండుగ జరుపుకునే విధంగా వినాయకుడి ప్రతిమలను ప్రతి సంవత్సరం అందించడం జరుగుతుందని చెప్పారు ఇంకా ఈ కార్యక్రమంలో గుమ్మడి వెంకట్ నారాయణ, కన్నెగంటి మురళీకృష్ణ, గుత్తా వెంకటరత్నం, ఈదర శ్రీనివాసరావు,పావులూరి రాంబాబు, ఆలపాటి వెంకట్రామయ్య,మల్లాది అర్జున్, వెంపటి హరిప్రసాద్, గుమ్మడి ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ఎప్పుడూ జరగదు - ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావుల హామీ

### వైసీపీ తప్పుడు ప్రచారం తో ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది

### త్వరలో రైల్వే జోన్ పూర్తి స్థాయి కార్యకలాపాలు



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 26.విశాఖపట్నం :విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరుగుతుందని అబద్ధపు ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులను నమ్మవద్దని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు మంగళవారం తన నివాసంలో విశాఖ పార్ల మెంట్ కూటమి ఎమ్మెల్యే లతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన "విశాఖ ప్రజల గర్వకారణమైన స్టీల్ ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకు రావడమే మా లక్ష్యం ప్రైవేటీ కరణ అసలు కాదు కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు అన్నారు.

స్టీల్ ప్లాంట్‌పై స్పష్టమైన హామీ ఇచ్చారు

ప్రస్తుతం ఉక్కు కర్మాగారం లోని మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో నడుస్తు న్నాయని, కాస్ట్ తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ వెల్లడించారు "ప్లాంట్‌కు సంబంధించిన భూములు అమ్మే ప్రశ్నే లేదు. ఎన్.ఎమ్.డి.సి కి కేవలం లీజ్ బేసిస్‌లో మాత్రమే ఇచ్చాం అని ,ప్రైవేటీ కరణ ఎప్పటికీ జరగదు" అని చెప్పారు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని లాభాల దిశగా నడిపించడానికి సమర్థవంత మైన నాయకత్వాన్ని అందిం చాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరాను రాబోయే రోజుల్లో కర్మాగారానికి సంబంధించిన వివిధ సమస్యలకు సమగ్ర పరిష్కారాలు లభిస్తాయి" అని విశ్వాసం వ్యక్తం చేశారు

రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పుడు మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు రన్ అవుతున్నాయి కాబట్టి ప్లాంట్ లాభాల దిశగా వెళ్తోంది, ప్లాంట్ లాభాల దిశగా రావడం మా మొదటి ప్రాధాన్యం అందుకు అను గుణంగా అన్ని చర్యలు తీసుకుంటాం గత 30 సంవత్సరాలుగా వెయ్యికి పైగా కాంట్రాక్టర్‌లు దాదాపు 15 వేల కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్లాంట్‌లో పనిచేస్తూనే ఉన్నారు కానీ అప్పట్లో ఎప్పుడైనా ప్రైవేటీకరణ జరిగిందా? ఇప్పుడు కూడా అలాంటి ప్రశ్నే లేదు ప్రస్తుతం మేనేజ్‌మెంట్ ఆలోచన అంతా ఖర్చులు ఎలా తగ్గించుకోవాలి ప్లాంట్‌ను ఎలా లాభాల్లోకి తీసుకు రావాలి అన్నదానిపైనే ఉంది అని చెప్పారు.

బీజేపీ తరపున విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ"ఉక్కు కర్మా గారం ప్రైవేటీకరణ చేయా లనే లక్ష్యం కేంద్రానికి లేదు. కేవలం నిర్వహణ సౌలభ్యం కోసం కొన్ని కాంట్రాక్టులు ఇచ్చే అవకాశం ఉంటుంది. కానీ అది ప్రైవేటీకరణకాదు" అని స్పష్టం చేశారు.

విశాఖ అభివృద్ధికి కేంద్రం వద్ద వినతిపత్రాలు

ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ఇటీవల రైల్వే మంత్రితో మాట్లాడి విశాఖ%-%బెంగళూరు కొత్త రైళ్లు, విశాఖ%-%తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కోసం విజ్ఞప్తి చేశామని, మంత్రిగారి స్పందన సానుకూలంగా ఉన్నదని అన్నారు మంగళ పాలెం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌పై కూడా స్పందించారని, త్వరలో సమస్య పరిష్కారం కానుందని తెలిపారు త్వరలో దక్షిణ భారత నోడల్ హబ్‌గా విశాఖలో డిసేబిలిటీ స్పోర్ట్స్ సెంటర్, మార్షల్ ఆర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించి నట్లు చెప్పారు రాబోయే రోజుల్లో విశాఖ%-%విజయవాడ జాతీయ రహదారి అప్‌గ్రేడ్, మెట్రో%-%ఫ్లైఓవర్ కారిడార్, గ్రీన్ కారిడార్లు, రోడ్డు భద్రతా చర్యలు వంటి అనేక ప్రాజెక్టుల కోసం కేంద్రాన్ని కోరినట్లు వివరించారు ఎస్.కోటను విశాఖ జిల్లాలో చేర్చాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు పంపాం. త్వరలో సానుకూల ప్రక్రియ జరగబోతోందని నమ్మకం ఉంది" అన్నారు.

# టీడీపీ తోటే విద్యారంగం అభివృద్ధి



మాచర్ల లక్ష్యం ప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యారంగం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వలనే జరిగిందని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. విలేకర్లతో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హోదాలో 13 సార్లు డీఎస్సీ నిర్వహించి రాష్ట్రంలో దాదాపు 1,85,000 ప్రభుత్వ టీచర్ల నియమకాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేసిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని వెల్లడిరచారు. కూటమి పార్టీలు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలో వచ్చిన సంవత్సరంలోపే విజయవంతంగా మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 టీచర్లను నియమిస్తూ విద్యారంగానికి పూర్వవైభవం తెచ్చిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దక్కించుకొన్నారన్నారు. ఈ నియామకాలే ప్రభుత్వ విద్యారంగం పట్ల టీడీపీ చిత్తశుద్ధిని నిరూపిస్తున్నట్లు తెలిపారు.

### విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలకు శుభం కలగాలి : ప్రత్తిపాటి

### - పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలు.

### - పర్యావరణహిత వినాయకుని పూజించి ప్రజలకు ఇబ్బందిలేకుండా పండుగ జరుపుకుందాం. : మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట ఆగస్టు 26 (లక్ష్యం న్యూస్)గణనాథుడు, పార్వతీపుత్రుడు, విఘ్నాలను హరించే విఘ్నేశ్వరుని అనుగ్రహం...చల్లని చూపులతో ప్రజలకు శుభం కలగాలి. వినాయక చవితి పర్వదినం మనందరికీ సుదినం. ఏడాదిలో అతి ప్రధాన పండుగైన వినాయక చవితిని ప్రజలందరూ పర్యావరణ హితంగా జరుపుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆశిస్తున్నాను. పాలవెల్లితో అలంకరించిన పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలున్నాయి. ఔషధ గుణాలున్న పత్రాలతో సంకట హర మూర్తిని పూజించడం వల్ల ఆరోగ్యంతో పాటు, ఐశ్వర్య సిద్ధి.. ఆయురారోగ్యాలు కలుగుతాయి. గణేశుని మండపాలకు ఉచిత విద్యుత్ అందచేయాలన్న కూటమిప్రభుత్వ నిర్ణయంతో వినాయకుని మందిరాలతో పాటు, ఊరూరా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ పందిళ్లు, చుట్టుపక్కల పరిసరాలు విద్యుత్ వెలుగులతో కళకళలాడుతాయి. శ్రుతిమించిన ధ్వని కాలుష్యం, బాణసంచా కాల్పులతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో లంబోదరుని పూజించి, తాము చేపట్టే ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆ గణేశుని ప్రార్థిస్తూ,నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు, అభిమానులకు భక్తిపూర్వక వినాయకచతుర్థి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలియచేశారు.

# విధి వంచితులపై చంద్రబాబు క్రూరత్వం



లక్ష్యం గుంటూరు ప్రతినిధికూటమి ప్రభుత్వం అహంకార ధరణితో విధి వంచితులైన దివ్యాంగుల పింఛన్ పట్ల క్రూరంగా ప్రవర్తిస్తూ వారి చావులకు కారణం కావటం బాధాకరమని వైసిపి గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి యందేటి వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మానవత దృక్పథంతో ఉండాల్సినా ప్రభుత్వం రెడ్ బుక్ పేరుతో రాక్షస పాలన సాగిస్తుందని దుయ్యపట్టారు. వైకల్యాన్ని ధ్రువీకరిస్తూ గతంలో ఇదే వైద్యులిచ్చిన సర్టిఫికెట్లు ఇప్పుడెందుకూ పనికి రావడం లేదని,వాటిని కాదనటం అంటే డాక్టర్లను అవమానించటమేనని తెలిపారు. ఫ్రీ వెరిఫికేషన్ పేరుతో మీరు చేస్తున్న దారుణానికి వీల్‌చైర్లలో, కాళ్లపై దేక్కుంటూ ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరగాలో చెప్పాలన్నారు. మీరు తగ్గిస్తున్న శాతం వల్ల ఒక్క పింఛన్లే కాదు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. ప్రతి నెలా ఆదుకున్న పింఛన్ ఇకపై ఆగిపోతోందని తీవ్ర మనస్తాపానికి గురైన దివ్యాంగుడు మారూరి రామలింగారెడ్డి, అలాగే శ్రీకాకుళంలో దివ్యాంగులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాపం ఊరికే పోదన్నారు. దయచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇకనైనా మానవతా దృక్పథంతో ఆలోచించి దివ్యాంగుల పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. రీవెరిఫికేషన్ పూర్తిగా ఎత్తివేసి దివ్యాంగులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

# జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులు - వి.ఎమ్.ఆర్.డి.ఏ చైర్మన్

విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 26.విశాఖపట్నం : జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులని ప్రభుత్వ పరంగావారి సంక్షేమానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. జర్నలిస్టులు వారి కుటుంబాలకు శ్రీ వినాయకుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం నగరంలోని అశీలమెట్ట జంక్షన్ వద్ద గల వేమన మందిరం ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 600 మంది జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహాలు, వినాయక వ్రత కల్పం పుస్తకాలు, వివిధ రకాల పూల పండ్ల మొక్కలు , మిఠాయిలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ మట్టి గణపతి మహా గణపతిగా భావించి ప్రతి ఒక్కరు పూజలు చేయాలి అన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అన్ని పండుగలు క్రమం తప్పకుండా నిర్వహించుకుంటున్న వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జర్నలిస్టు మిత్రులకు గణేశ పూజా సామాగ్రి అందచేయడం ఆనందంగా ఉందన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మట్టి వినాయక ప్రతిమలనే పంపిణీ చేస్తున్నా మన్నారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు అక్రెడిటేషన్లు, రైల్వే పాసులు, హెల్త్ కార్డులు, చిన్న పత్రికలకు ఎంప్యానెల్మెంటు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు దశల వారీగా వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ ఉద్యానవన విభాగం డైరెక్టర్ మూల దామోదర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిధి మేరకు మొక్కలు పెంచాలని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు..ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్ట్ మిత్రులు ఈ పండుగను ఆనందంగా జరుపు కోవాలన్నారు. జరలిస్టులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని తాము ఆశాభావంతో ఉన్నామన్నారు.

## వినాయకుని విగ్రహాల వద్ద డీజెలకు అనుమతి లేదు, ఎస్ఐ జి. పుల్లారావు .



నాదెండ్ల ఆగస్టు 26 (లక్ష్యం న్యూస్)మండలంలో నేడు జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల వద్ద డీ జే లు పెట్టుకునే అనుమతి లేదని ఎస్సై జి పుల్లారావు నిర్వాహకులను హెచ్చరించారు.వినాయకుని నిమజ్జనానికి తరలించే సమయంలో కూడా డీజేలకు అనుమతి లేదన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయకుని వేడుకలు నిర్వహించు కోవాలన్నారు. వినాయకుని విగ్రహాల వద్ద ఏర్పాటుచేసే మైకులు కూడా అనుమతి తీసుకోవాలన్నారు రాత్రి 10 గంటల లోపే పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు.వినాయకుని వేడుకలు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు భక్తి భావాలతో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని విగ్రహాల కోసం ఏర్పాటుచేసిన పందిళ్ళ వద్ద రాజకీయ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదన్నారు. విగ్రహాల వద్ద ఎలాంటి సంఘటనలు జరిగిన నిర్వాహకులదే పూర్తి బాధ్యత అన్నారు. అదేవిధంగా కులాలు మతాలు పార్టీలు ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వేడుకలు ముగిసే వరకు ప్రతి గ్రామంలో పోలీస్ గస్తీ కొనసాగుతుందన్నారు.ఎవరైనా మద్యం సేవించి వేడుకలు నిర్వహించే ప్రదేశంలో కానీ గ్రామాల్లో కానీ అసభ్యంగా ప్రవర్తించకూడదు అన్నారు. అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

విఘ్నాలు తొలగి, విజయాలు దరిచేరి

## ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు



యద్లపాడు ఆగస్టు 26 (లక్ష్యం న్యూస్)సర్వ విఘ్నాలను అధిగమించి, జయమును కలిగించే వినాయకుడి ఆశీర్వాదములతో అన్ని రంగాలలోను ముందుండాలని, సంపూర్ణ ఆరోగ్యములతో జీవించాలని మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు అకాంక్షించారు.కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఆయన వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు. సాయిబాబా మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తూ వారి అభిమానాన్ని చూరగొంటుందని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తూ.. ప్రతి పేదవాడి కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా వినాయక ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించటంతో పాటు, రానున్న దసరా సందర్భంగా కూడా ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

విఘ్నాలు తొలగి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి

హయాంలో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఏడాది పాలనలోనే చక్కదిద్ది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వెల్లడించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా తీసుకొని, గత తప్పిదాలను సరిచేస్తూ, భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించేలా ఉమ్మడి ప్రణాళికతో, రాజకీయాలకు అతీతంగా ఆంధ్రప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనను అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు నమ్మకంతో గెలిపించారన్న నిజాన్ని నమ్మి కూటమి ప్రభుత్వం ప్రజాసేవతో ఆ ఋణం తీర్చుకుంటుందన్నారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని సాయిబాబా ఆకాంక్షించారు.

### ఇంటింటికి వినాయక విగ్రహాలు పంపిణీ



బాపట్ల ఆగస్టు26( లక్ష్యం న్యూస్)లిఅఖండ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ నేతృత్వంలో మాస కళ్యాణ్ చక్రవర్తి సహకారంతో మట్టి వినాయక ప్రతిమలను ఇంటింటికి ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
మంగళవారం 17వ వార్డు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో ఇంటింటికి మట్టి గణపతి విగ్రహాలను పూజా పుస్తకాలను పంచినారు.ప్రజాప్రతినిధులకు ప్రజలకు భక్తులకు సురేష్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విన్నకోట అశోక్ కత్తుల మేఘనాథ్ ఓబినేని అఖిలేష్ గంగు శిరీష్ గండికోట అంకమ్మ దూళిపూడి నాగరాజు భీమిరెడ్డి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహాల వద్ద డీజెలకు అనుమతి లేదు, ఎస్ఐ టి శివరామకృష్ణ .



యద్లపాడు ఆగస్టు 26 (లక్ష్యం న్యూస్)మండలంలో నేడు జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల వద్ద డీ జే లు పెట్టుకునే అనుమతి లేదని ఎస్ ఐ టి శివరామకృష్ణ నిర్వాహకులను హెచ్చరించారు.వినాయకుని నిమజ్జనానికి తరలించే సమయంలో కూడా డీజేలకు అనుమతి లేదన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయకుని వేడుకలు నిర్వహించు కోవాలన్నారు.
వినాయకుని విగ్రహాల వద్ద ఏర్పాటుచేసే మైకుల కు కూడా అనుమతి తీసుకోవాలన్నారు రాత్రి 10 గంటల లోపే పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు.వినాయకుని వేడుకలు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు భక్తి భావాలతో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని విగ్రహాల కోసం ఏర్పాటుచేసిన పందిళ్ళ వద్ద రాజకీయ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదన్నారు. విగ్రహాల వద్ద ఎలాంటి సంఘటనలు జరిగిన నిర్వాహకులదే పూర్తి బాధ్యత అన్నారు. అదేవిధంగా కులాలు మతాలు పార్టీలు ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వేడుకలు ముగిసే వరకు ప్రతి గ్రామంలో పోలీస్ గస్తీ కొనసాగుతుందన్నారు.ఎవరైనా మద్యం సేవించి వేడుకలు నిర్వహించే ప్రదేశంలో కానీ గ్రామాల్లో కానీ అసభ్యంగా ప్రవర్తించకూడదు అన్నారు. అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# 2.71 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 26.విశాఖపట్నం : సాగర్ నగర్, జీవీఎంసీ 8 వ వార్డు పరిధిలోని రూ. 2.71 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం సాగర్ నగర్ లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. రూ. 16 కోట్లతో సాగర్ నగర్ బీచ్ సుందరీకరణకు ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే రూ. 3 కోట్లతో ఈట్ స్ట్రీట్ ప్రారంభిస్తున్నామని వివరించారు. వైసీపీ హయాంలో అయిదేళ్ల పాటు అభివృద్ధి అన్న పదాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. సాగర్ నగర్, రాజీవ్ నగర్, వాడపాలెం, చిన్న రుషికొండ, పెద్ద రుషికొండ, తిమ్మాపురం, వికలాంగుల కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదించిన 14 అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చెట్టిపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, మంగాదేవి, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, రాంబాబు, గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర కుమార్, గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# డిఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ వార్షిక తనిఖీలు








లిఅనకాపల్లి పట్టణం,లక్ష్యం ప్రతినిది ఆగస్టు 26:విశాఖపట్నం రేంజ్ డిఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ , అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్, అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు.
మహిళా పోలీస్ స్టేషన్ వద్ద డిఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీమతి శ్రావణి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణలు డిఐజీ స్వాగతం పలికి పూల మొక్కను అందజేశారు.
తనిఖీల సందర్భంగా డిఐజీ మాట్లాడుతూ, మహిళా పోలీస్ స్టేషన్ ద్వారా మహిళా భద్రతా చర్యలను మరింత బలపరచాలని, కౌన్సిలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్ నిరోధక చట్టం, ఈవ్‌టీజింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, శక్తి యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రచారం చేయాలని ఆదేశించారు.తరువాత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డిఐజీ ట్రాఫిక్ స్మార్ట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠినమైన చర్యలు చేపట్టాలని, ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, మున్సిపల్ తదితర శాఖలతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని డిఐజీ స్పష్టంగా ఆదేశించారు.
ఈ తనిఖీల ద్వారా జిల్లా పోలీస్ విభాగం మహిళా భద్రత, ట్రాఫిక్ భద్రతా ప్రమాణాలను మరింతగా మెరుగుపరచే దిశగా కృషి చేస్తుందని డిఐజీ పేర్కొన్నారు.

# జె యం జె మహిళా కళాశాల ఫిజికల్ ఫిట్నెస్ పై అవగాహన ర్యాలీ




తెనాలి ఆగస్ట్26(లక్ష్యం న్యూస్) స్థానిక జె యం జె మహిళా కళాశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవము శు క్రవారం సందర్భంగా కళాశాల లో స ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధ్యాపకురాలు డాక్టర్ అరుణ సుజాత విద్యార్థినులకు ఫిజికల్ ఫిట్ నెస్ కోసం కబడి, చెస్, పోటీలను నిర్వహించారు. ఫిట్ నెస్ గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కోచ్ రవీంద్ర కోచ్ ఫిజికల్ ఫిట్ నెస్ గురించి మాట్లాడుతూ ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి , ఆటలు ఆడాలి అపుడే ఫిజికల్ ఫిట్ నెస్ ఉంటుంది అన్నారు. ప్రతి మనిషి మానసికంగా ధృఢంగా ఉండాలి. అందుకే ఏదో ఒక మార్గంలో ఫిట్‌నెస్ సాధించాలని, ఉదాహరణకు వారానికి రెండు సార్లు ఏదో ఒక ఆట ఆడాలి.ఇది కండరాలను బలోపేతం చేస్తుంది, గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది, ఎముకలను ధృఢంగా ఉంచుతుంది, నిద్ర నాణ్యతను పెంచుతుంది, ఒత్తిడి మరియు నిరాశను తగ్గిస్తుంది, మరియు డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వ్యాయామం ఎముకలను బలంగా ఉంచడానికి, ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సంబంధిత వ్యాధులను నివారించడానికి సహాయపడుతుంది అని అన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రజలకు ఫిట్ నెస్ స్లోగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ శాంత మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదాన్ని అందరూ పాటించాలి అని, ఎందుకు జాతీయ క్రీడ దినోత్సవం జరుపుకుంటున్నా మో తెలియచేశారు.హాకీ దిగ్గజం మాజీ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ రోజలిన్, స్పోర్ట్స్ విద్యార్థినులు పాల్గొన్నారు.
.

## స్త్రీ శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



కారంపూడి: ఆగస్టు 26 మంగళవారం ( లక్ష్యం న్యూస్)సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళామణు లందరికీ ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సభా ఏర్పాట్లును ఆయన పరిశీలించి, శ్రేణులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో సూపర్ సిక్స్ హామీలన్నీ 90% అమలయ్యాయని, ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. అందుకుగాను మాచర్ల నియోజకవర్గ స్థాయిలో కారంపూడి మండల కేంద్రంలో మహిళచే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి, కృతజ్ఞతలు తెలిపేందుకు, కూటమి పార్టీల శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ భారీ బహిరంగ సభకు పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు అతిరథ మహారథులు హాజరవుతారని ఆయన వెల్లడించారు. కావున ఈ సభకు నియోజకవర్గంలోని అన్నీ మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము,మునుగోటి సత్యం, బొల్నేడి శ్రీనివాసరావు,నాగారపు రామకృష్ణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బాణావత్ బాలు నాయక్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ప్రజలకు పోలీస్ సిబ్బందికి పాత్రికేయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జిల్లా ప్రజలు చవితి వేడుకలు ఘనంగా జరుపుకోవాలి



నరసరావుపేట ఆగస్టు 26 (లక్ష్యం న్యూస్):: వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య మత సామరస్యాన్ని పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు ఈ వినాయక చతుర్థి ప్రతి ఒక్కరి జీవితాల్లో సకల శుభాలు కలిగించాలని ఎటువంటి విఘాతం లేకుండా ప్రజల తలపెట్టిన కార్యాలు సాఫల్యం పొందాలని సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు ఆదేశాలను పాటించాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాలలో పందిళ్లు లేదా మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని, సింగిల్ విండో విధానంలో https://GaneshUtsav.net అను వెబ్సైట్ ద్వారా అనుమతులను సులభంగా పొందవచ్చని చెప్పారు పందిళ్లు/మండపాలలో అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ వైరింగ్ సక్రమంగా చేయించుకోవాలని సూచించారు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రత్త వహించాలి. అలాగే అగ్నిమాపక మరియు విద్యుత్ శాఖల సూచనల మేరకు ఇసుక, నీళ్లు వంటి అవసరమైన సదుపాయాలను ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు పందిళ్ల వలన ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, అధిక ధ్వనులు సృష్టించే పరికరాలను వినియోగించరాదని తెలిపారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద ఉత్సవ కమిటీ ప్రతినిధులు తప్పనిసరిగా కాపలా వహించాలని విలువైన వస్తువులు మండపాలలో ఉంచరాదని సూచించారు ఇతర మతాలను లేదా వ్యక్తులను కించపరిచే విధంగా మాట్లాడరాదని, రెచ్చగొట్టే లేదా ప్రజాశాంతి భంగం కలిగించే చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు అదేవిధంగా అసభ్యకర నృత్య ప్రదర్శనలు నిర్వహించరాదని తెలిపారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు వినాయక మండపాల ఏర్పాట్లలో కమిటీ సభ్యులు నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, వినాయక చవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 27 ఆగస్టు 2025

## ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్



చిలకలూరిపేట 26 (లక్ష్యం న్యూస్) పట్టణంలోని రైతు బజార్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని నివారించడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రావు, రైతు బజార్ ఈవో షేక్ కాజాతో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.పట్టణంలోని షాపుల్లో తనిఖీలు నిర్వహించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్న వ్యాపారులకు జరిమానా విధించారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రావు మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడే వారిపై తనిఖీలు కొనసాగిస్తామని, వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. అంతేకాకుండా, దుకాణదారులు కొనుగోలుదారులకు జనపనారతో చేసిన జ్యూట్ బ్యాగులను అమ్మాలని, అలాగే కొనుగోలుదారులు తమ ఇంటి నుంచి చేతి సంచులను తెచ్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ డ్రైవ్ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఒక భాగం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణానికి మేలు చేసే ప్రత్యామ్నాయాలను వాడాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

## లిఅగ్నిమాపక కేంద్రాన్ని శంకుస్థాపన చేసిన హెూం మంత్రి అనిత



మధురవాడ లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 26
ఎండాడ మంగళవారం సాయంత్రం 4 గంటలకు అగ్నిమాపక కేంద్రాన్ని హెూంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు ఈమెతోపాటు
భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు
ఎండాడలో అగ్నిమాపక కేంద్రం శంకుస్థాపన చేశాం 15 ఫైనాన్స్ నిధులతో సుమారు 2.25 కోట్లతో శంకుస్థాపన చేయడం జరిగింది వీలైనంత త్వరగా ప్రజలకి అందుబాటు లోకి తీసుకొస్తాం అన్నారు ఎటువంటి ఆధారాలు లేకుండా విక లాంగుల పెన్షన్ పై ఆరో పణలు చేస్తున్నారు ప్రచారం చేయడానికి వాళ్ళు మీడియా సంస్థలు ముందుకు వచ్చాయి తప్పనిసరిగా ఆరోపణ తిప్పుకొట్టే బాధ్యత మేము తీసుకుంటున్నాం అర్హులైన వికలాంగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్లు తొలగింపబడవుఅన్నారు

## మోటార్ సైకిల్ మెకానిక్ ఆత్మహత్య

మాచర్ల లక్ష్యం ప్రతినిధి : స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ సమీపంలో మోటార్ సైకిల్ మెకానిక్ షెడ్ నడిపే షేక్ నాగుల (30) మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రింగ్ రోడ్డు సెంటర్ రైలు కట్ట ప్రాంతంలో నివాసం ఉండే నాగుల సాయంకాలం ఆరు గంటల సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగులకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పిల్లలు పుట్టింటికి వెళ్లి కొద్దిరోజులైంది. ఇంట్లో నాగుల, నాగుల స్నేహితుడు ఇద్దరు కలిసి మంగళవారం మద్యం సేవించినట్లు తెలిసింది. మద్యం మత్తులోనే నాగుల ఈ అఘాయిత్యానికి పాల్పడినాడని, ఎందుకు చనిపోయింది కారణాలు తెలియలేదని బంధువులు చెప్తున్నారు.

## ఏ ఆర్ కానిస్టేబుల్ సూసైడ్ వీడియో హల్ చల్



మాచర్ల లక్ష్యం ప్రతినిధి :మాచర్ల రూరల్ పరిధిలో పనిచేస్తున్న ఏ ఆర్ కానిస్టేబుల్ షరీఫ్ సూసైడ్ వీడియో మంగళవారం వైరల్ అయింది. తన దగ్గర ఓ మహిళ రెండు లక్షల రూపాయలతో పాటు అదనంగా 70 వేల రూపాయలు తీసుకున్నదని, ఆ డబ్బులు తిరిగి చెల్లించమని అడిగితే ఆమె, ఆమె భర్త తనమీద ఎస్సీ ఎస్టీ కేసు పెడతామని బెదిరింపులకు దిగారని వాపోయాడు. తాను తన భార్యకు అన్యాయం చేసి, ఈ మహిళ విషయంలో సన్నిహితంగా ఉండి దూరం చేసుకున్నానని ఆ వీడియోలో తెలిపాడు. ఆ మహిళ తనతో వివాహేతర సంబంధం జరిపిందని, తనకు నేను తాళి కూడా కట్టానని, తమకు ఓ బిడ్డ కూడా జన్మించిందని తెలిపాడు. తన భర్త నపుంసకుడని, ఇష్టం లేని పెళ్లి చేసి తన గొంతు కోశారని మాయ మాటలు చెప్పి తనకు దగ్గర అయిందని ఆ వీడియోలో వెల్లడిరచారు. తనమీద డి.ఎస్.పి కి, ఎస్పీకి తప్పుడు ఫిర్యాదులు చేసిందని, తనకు ఆత్మహత్య శరణ్యమని, తన చావుకు, తన తల్లిదండ్రుల చావుకు వారిదే బాధ్యత అని వాపోయాడు. తాను పెద్ద తప్పు చేశానని, మంచి భార్యని దూరం చేసుకున్నానని, తను చనిపోయాక తనను పిల్లలను ఒక్కసారి వచ్చి చూసుకోవాలని భార్యని వేడుకున్నాడు. ఈ వీడియో వైరల్ కావడంతో పోలీసు వర్గాల్లో కలకలం రేగి ఏఆర్ కానిస్టేబుల్ షరీఫ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా మాచర్ల మండలం తాళ్లపల్లి బ్రిడ్జి వద్ద ఉన్న షరీఫ్ కు కౌన్సిలింగ్ ఇచ్చి రూరల్ స్టేషన్ కు తరలించారు. షరీఫ్ పై సోమవారం నరసరావుపేట లోని ఎస్పీ కార్యాలయంలోనూ, మహిళా పోలీస్ స్టేషన్ లోనూ ఆ మహిళ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇరువర్గాల ఫిర్యాదులను తీసుకుంటున్నట్లు మాచర్ల రూరల్ సీఐ హఫీజ్ భాష తెలిపారు.

# కృష్ణా జిల్లాకు వంగవీటి పేరు పెట్టాలి -

### -మనోభావాలను ప్రభుత్వం గుర్తించాలి -చందు జనార్దన్ -రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు



విజయవాడ -ఆగస్టు 26 (లక్ష్యం న్యూస్ )కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ డి మాండ్ చేసారు. మంగళవారం విజయవాడ లో గాంధీనగర్ లో ప్రెస్ క్లబ్ లో రాష్ట్రకపు జేఏసీ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాకు వంగవీటి నామకరణం డి మాండ్ తో జరిగిన సమావేశానికి చందు జనార్ధన్ అధ్యక్షత వహించారు. పేద బడుగు వర్గాల పెన్నిధి ఎస్ సి,ఎస్ టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి నామ కరణం కృష్ణా జిల్లాకు చేయాలని చందు జనార్ధన్ తీర్మానం ప్రవేశ పెట్టగా సమావేశం ఏక గ్రీవం గా ఆ మోధించింది.రాష్ట్రంలోవివిధ జిల్లాలకు సంస్థల కు ఇప్పటికే మహెూన్నత వ్యక్తుల పెర్లు పెట్టారని వారిని గౌరవిస్తామని ఆహ్వానిస్తా మని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు కాపు లను పెద్దన్న పాత్ర పోషించమని అన్నారు. తద్వారా %ంఎ ర్% బీసీ మైనారిటీ వర్గాలతో కలిపి రాజ్యాధికారం తథ్యం అనిపిలుపు నిస్తే వారి ఆదేశాలతో కాపులు పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చారని చందు జనార్ధన్ తెలిపారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం తేగా తద్వారా కేంద్రం లో అధికారం తెవడానికి కూటమి కారణం అయ్యిందని ఈ విజయం పెద్దన్న పాత్ర పోషించడం ద్వారానే సాధ్యం అయ్యిందని గుర్తు చేసారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, జనసేన అధినేత పెద్దలు పవన్ కళ్యాణ్ గారు, గౌరవ మంత్రి వర్యులు నారా లోకేష్ గారు లక్షలది వంగవీటి రంగా గారి అభిమానుల మ మనోభావాలను గౌరవించి కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా గారి నామకరణం చెయ్యాలని రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ కోరారు.ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గ్రామంలో వంగవీటి రంగా గారి విగ్రహం ఉన్న పరిస్థితి నెలకొందని నేటి యువత రంగాగారి పట్ల అభిమానం పెంచుకొని గ్రామాల్లో ప్రతి బజార్ లో ఒక విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని అటువంటి నాయకుడ్ని గౌరవించు కోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని కోరారు. సూచించారు. జేఏసీ సమావేశం లో పాల్గొన్న ప్రతి నాయకులు కృష్ణ జిల్లాకి వంగవీటి మోహన రంగాగారి పేరు పెట్టాలని కోరారు.ఈ సమావేశం లో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,చెన్ను పాటి శ్రీనివాస్, మా ఆర్ట్స్ అధినేత లు చంటి, బాబీ, నీలిబండ్ల బాల, రాజనాల బొబ్జి,రామాయనపు సాంబయ్య,నీలిబండ్ల రాజు,నేరుసు కృష్ణాంజనేయులు, పోరుమామిళ్ళ ఈశ్వర్, చందు భావ నారాయణ,శశి భూషణ్, పెన్నేటి దామోదర్, గంటా సాయి వర ప్రసాద్,ఆకుల తిరుమల రావు, కామ్మేల రజిని, తన్నేరు శివశంకర్, నీలిబండ్ల రాజు,కటకం ధర్మారావు, కొప్పుల వెంకట్,కొక్కిరాల సంజీవ్, నరహరి,కేతినీడు భాస్కర్,మసా బత్తుల శ్రీనివాస్,కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్,పెద్దిరెడ్డి అనిత, పెద్దిరెడ్డి రమణ,కంది నాయుడు, కాళ్లపాలెం బుజ్జి,ముళ్ళపూడి నాగేశ్వర రావు, రాంబాబు, లంక రాంబాబు తాసితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం -పర్యావరణాన్ని కాపాడుకుందాం

### బెల్లంకొండ చారిటబుల్ ట్రస్ట్,వాసవి మణికంఠ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



సత్తెనపల్లి,ఆగస్ట్ 26(లక్ష్యం న్యూస్): బెల్లంకొండ చారిటబుల్ ట్రస్ట్, వాసవి మణికంఠ క్లబ్ సత్తనపల్లి వారి ఆధ్వర్యంలో ఐదులాంతర్ల సెంటర్లోని వనమా నాగేశ్వరరావు షాప్ వద్ద 1000 మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు మాట్లాడుతూ.. మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను అందరు ఉపయోగించాలని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, బెల్లంకొండ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బెల్లంకొండ నాగసాయి ప్రసాద్, వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థానం చైర్మన్ బచ్చు కొండలు, వాసవి మణికంఠ క్లబ్ అధ్యక్షులు కొప్పురావూరి కాశీ వెంకట సుబ్బారావు, సెక్రటరీ సూరే శ్రీనివాసరావు,దేవరపల్లి కాశీ విశ్వేశ్వర రావు, జోన్ చైర్మన్ వనమా నాగేశ్వరరావు, బాలనాగు శివ కోటేశ్వరావు, గ్రంథిశిల శ్రీనివాసరావు, కొప్పురావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన దివ్వెల గోపి కోమెరపూడి, టి పద్మావతి, జి పద్మజ మరియు పిల్లుట్ల కోటేశ్వరరావులకు సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిధిగా హాజరైన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి

### పాత్రికేయుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహణ





విజయపురి సౌత్‌బీ ఆగస్ట్ 26 మంగళవారం ( లక్ష్యం న్యూస్ ) మాచర్ల మండలం విజయపురిసౌత్ కు చెందిన సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, పలువురు సీనియర్ పాత్రికేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యాధరణి మురళి, పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ కష్టే ఫలి అనే నినాదంతో ఎంతోకాలంగా పాత్రికేయ రంగంలో తనదైన శైలిలో రాణిస్తున్న పాత్రికేయుడు విజయ్ అన్నారు. సాధారణ రిపోర్టర్ నుంచి జిల్లా బ్యూరో ఇన్చార్జి స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు శ్రీరామ్మూర్తి, పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, పీవీఆర్ యాదవ్, ఇల్లూరి పుల్లారెడ్డి, ఉప్పలపాటి కళ్యాణ్ కుమార్, శేషు, సంతవరపు లక్ష్మీనారాయణ, కుందూరు శ్రీనివాసరెడ్డి, గట్ల కోటిరెడ్డి, బి.శ్రీనివాసరావు, చంద్రారెడ్డి, బుట్టి అక్కయ్య, ముక్కంటి, రవికుమార్, ఆర్కే, చంద్రశేఖర్, శ్రీకాంత్, మణికంఠ, కలుకూరి నాగేంద్రబాబు, శివ పలువురు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నసీర్ వినాయకచవితి శుభాకాంక్షలు...

### పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడంపై హర్షం



గుంటూరు ఆగస్టు 26లక్ష్యం ప్రతినిది గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వినాయకచవితి పండుగ వేడుకలు నిర్వహించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా వినాయకచవితి పందిళ్లకు ఉచితంగా విద్యుత్ అందించడం చరిత్రలో ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. పండుగ తొలి రోజు నుంచి నిమర్జనం వరకు ఎలాంటి విఘ్నాలు లేకుండా నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరికీ గణనాథుని నిండు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

### పర్యావరణ హితం గా మట్టి గణపతిని పూజిద్దాం.

### పల్నాడు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్.



సత్తెనపల్లి,ఆగస్ట్ 26(లక్ష్యం న్యూస్): పర్యావరణ హితముగా మట్టి గణపతితో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పట్టణంలో పలు వార్డుల్లో మట్టి వినాయక ప్రతిమలు, వినాయక వ్రత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజేసే పండుగే ఈ వినాయక చవితి అని ఆయన చెప్పారు. భగవంతుని స్వరూపాలైన గాలి, నేల, నీరు,చెట్టు ప్రేమ విశిష్టతను చవితి తెలియజేస్తుందన్నారు. గాలి,నీరు, పర్యావరణం కలుషితం కాకుండా నేల నుంచి మట్టిని సేకరించి సహజమైన విఘ్నేశ్వరుని ప్రతిమ తయారు చేసి పసుపు, కుంకుమ వివిధ రకాలైన ఆకులతో అలంకరణ చేసి పూజిస్తే అటు పర్యావరణం, ఇటు అండగాను ఆస్వాదించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ప్రజలకు ఆయన చవితి శుభాకాంక్షలు తెలిపారు . ఈ నేపథ్యంలో పాత పద్మశాలి పేట, రాజుల కాలనీ, బ్రహ్మంగారి గుడి సెంటర్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో మట్టి ప్రతిమలు, వ్రత సంకల్ప పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాకరపర్తి సతీష్, పొత్తూరి దుర్గారావు, షేక్. సుభాని, జానీ, కరిముల్లా, జొన్నలగడ్డ సంజయ్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు తదితరులు పాల్గొన్నారు..

### ఎమ్మెల్యే నసీర్ వినాయకచవితి శుభాకాంక్షలు...

### పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడంపై హర్షం



గుంటూరు ఆగస్టు 26లక్ష్యం ప్రతినిది గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వినాయకచవితి పండుగ వేడుకలు నిర్వహించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా వినాయకచవితి పందిళ్లకు ఉచితంగా విద్యుత్ అందించడం చరిత్రలో ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. పండుగ తొలి రోజు నుంచి

# గత పదేళ్లలో అధికారులు ఎన్ని కేజీల బంగారం సీజ్ చేశారో తెలిస్తే.. వామ్మో అనాల్సిందే..!



లెక్కలు చూస్తే చుక్కలు కనిపిస్తాయి. మాకో లెక్కుంది....కానీ బంగారం మాత్రం లెక్క పెట్టలేనంత ఉంది అంటోంది కేంద్ర ఆర్థిక శాఖ. ఒకటి కాదు రెండు కాదు...వేల కిలోల బంగారం పట్టుబడింది. అది కూడా మన దేశంలోనే! నమ్మలేకపోతున్నారా? ఇది కేంద్ర ఆర్థిక శాఖ చెప్పిన పచ్చి నిజం. గత పదేళ్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పసిడి కొండ గురించి తెలుసుకుందామా..కిలో బంగారం చూసి ఉంటారు. నగల షాపుకు వెళితే పది కిలోల నుంచి మహా అయితే వంద కిలోల బంగారు నగల దాకా చూసి ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక శాఖ దగ్గరున్న పసిడి కొండను చూస్తే కళ్లు తిరిగి పడిపోవడం ఖాయం. దేశవ్యాప్తంగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ బంగారంప్రభుత్వం దగ్గర గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. అది ఏకంగా పుత్తడి కొండంత అయింది. గత పదేళ్లలో అధికారులు సీజ్ చేసిన బంగారంఅక్షరాలా 31,772.34 కిలోలట! 2015 నుంచి 2025దాకా పట్టుబడ్డ గోల్డ్ ఇది. అత్యధికంగా 2023-24లో 4,971.68 కిలోల బంగారం సీజ్ చేశారు అధికారులు. దీనికి సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖతాజాగా విడుదల చేసిన లెక్కల్లో తెలిపింది.బంగారం అక్రమ తరలింపునకు సంబంధించి2015-16లో 2,815 కేసులు నమోదు కాగా, 2,972.07 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2016-17లో కేసుల సంఖ్య 1,573కి తగ్గినా, 1,520.24 కిలోల బంగారం పట్టుబడింది. 2017-18లో 3,131 కేసులతో పాటు 3,329.46 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2018-19లో కేసులు 5,092కి పెరిగి, 4,292.29 కిలోల బంగారం సీజ్ చేశారు. 2019-20లో 4,784 కేసులు నమోదై 3,626.85 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2020-21లో కేసుల సంఖ్య 2,034కి తగ్గి, 1,944.39 కిలోల బంగారం మాత్రమే పట్టుబడింది.

2021-22లో 2,236 కేసులతో 2,172.11 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2022-23లో కేసులు 4,619కి పెరిగి, 4,342.85 కిలోల బంగారం సీజ్ చేశారు. అత్యధికంగా 2023-24లో 6,599 కేసులు నమోదు కాగా, 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2024-25లో కేసుల సంఖ్య 3,005గా ఉండగా, 2,600.40 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ సమయాల్లో అక్రమంగా తరలించే బంగారం పట్టుబడితే, దాన్ని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తారు పోలీసులు. అలాగే స్మగుల్డ్ గోల్డ్, ఇక ఎన్నికల సమయాల్లో పట్టుబడ్డ గోల్డ్‌ని కూడా ఐటీ శాఖకు అప్పగిస్తారు. ఐటీ డిపార్ట్‌మెంట్ దానిపై విచారించి, అది సక్రమమే అని తేలితే, ఓనర్లకు ఆ బంగారాన్ని అప్పగిస్తుంది. అయితే గత పదేళ్లలో దాదాపు 32 వేల కిలోల బంగారం ఐటీ శాఖ దగ్గరే ఉండిపోయిందంటే, ఆ గోల్డ్‌ని ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదనే అర్థం. అంటే దేశంలో అక్రమంగా ఎంత బంగారపు లావాదేవీలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

దీని విలువ 32 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.

ఈ గణాంకాలు చూస్తే, కొన్ని సంవత్సరాల్లో కేసుల సంఖ్య తగ్గినా, బంగారం స్వాధీనం పరిమాణం ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. ఇది అక్రమ రవాణా మార్గాల్లో మార్పులు, తనిఖీల తీవ్రత, అంతర్జాతీయ ధరల ప్రభావం వంటి అంశాల మీద, గోల్డ్ స్మగ్లింగ్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## వ్యాపారం

# భారత్‌లోనే ఐఫోన్17 తయారీ



భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. తాజాగా యాపిల్ సంస్థ తన కొత్త మోడల్ 'ఐఫోన్ 17' ఉత్పత్తిని భారతదేశంలో ప్రారంభించింది. నివేదిక ప్రకారం, బెంగళూరులోని ఫాక్స్‌కాన్ కొత్త తయారీ ప్లాంట్‌లో ఈ ఉత్పత్తి లాంచ్ చేసింది. దాదాపు రూ.25,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన ఈ కేంద్రం, చైనా వెలుపల ఫాక్స్‌కాన్‌కు రెండో అతిపెద్ద తయారీ యూనిట్ కావడం విశేషం. భారతదేశంలో ఐఫోన్ తయారీ కేంద్రం ఏర్పాటు అవుతుండటంతో గతంలో 300 మందికి పైగా చైనా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను ఫాక్స్‌కాన్ భారతదేశానికి పంపింది. అయితే ఉత్పత్తి ప్రారంభానికి ముందు చైనా ఈ నిపుణులను అకస్మాత్తుగా వెనక్కి పిలిపించింది. దీంతో ఐఫోన్ 17 ఉత్పత్తిలో కొంత ఆలస్యం ఏర్పడింది.ఫాక్స్‌కాన్ ఈ అడ్డంకిని అధిగమించడానికి తైవాన్‌తో సహా ఇతర దేశాల నుండి నిపుణులను నియమిస్తోంది. అయినప్పటికీ ప్రస్తుతం ఐఫోన్ 17 ఉత్పత్తి చిన్న స్థాయిలో మాత్రమే ప్రారంభమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా తయారీ సరఫరా గొలుసును చైనా నుండి దూరంగా తరలించే ప్రయత్నాలలో భాగంగా యాపిల్ భారతదేశాన్ని ఒక కీలక భాగస్వామిగా చూస్తోంది. దీని ఫలితంగా అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిలో భారతదేశం చైనాను అధిగమించింది. పరిశోధనా సంస్థ కెనాలిస్ ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో అమెరికా దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లలో 'మేడ్ ఇన్ ఇండియా' ఫోన్ల వాటా 44 శాతానికి పెరిగింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది కేవలం 13 శాతం మాత్రమే ఉంది. మరోవైపు ఇదే కాలంలో చైనా వాటా 61 శాతం నుండి 25 శాతానికి పడిపోయింది.భారత ప్రభుత్వం దేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఇండియా ఐఫోన్ తయారీ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. మార్కెట్ పరిశోధనా సంస్థ కెనాలిస్ ప్రకారం, 2025 జనవరి నుండి జూన్ వరకు భారతదేశంలో 2.39 కోట్ల ఐఫోన్‌లు తయారయ్యాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 53 శాతం అధికంగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో (జనవరి-జూన్) ఐఫోన్ తయారీ సంఖ్య 1.50 కోట్లు ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన 52 శాతం వృద్ధి నమోదైంది. అమెరికాలో అమ్ముడవుతున్న మొత్తం ఐఫోన్‌లలో 78 శాతం భారతదేశంలోనే తయారవుతున్నాయి. పరిశోధనా సంస్థ సైబర్ మీడియా రీసెర్చ్ ప్రకారం, భారతదేశం నుండి ఐఫోన్ ఎగుమతులు 2.28 కోట్ల యూనిట్లకు పెరిగాయి. భారత్‌లో యాపిల్ తన ఉత్పత్తిని వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తున్నాయి. హైటెక్ అసెంబ్లీ లైన్‌లను చైనా ఇంజనీర్లు నిర్వహించి, భారతీయ కార్మికులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ కీలకమైన సహకారం కోసం ఉత్పత్తికి ఆటంకాలు కలగకుండా భారత ప్రభుత్వం చైనా ఇంజనీర్లకు వీసా సౌకర్యాలను కూడా కల్పించింది. ఈ చర్యలు భారతదేశం గ్లోబల్ టెక్నాలజీ తయారీ రంగంలో ఒక శక్తిగా ఎదగడానికి దోహదపడుతున్నాయి.

# దులీప్ ట్రోఫీ షెడ్యూల్ ఖరారు




ముంబై: ప్రతిష్ఠాత్మమైన దులీప్ ట్రోఫీకి ఆగస్టు 28న తెరలేవనుంది. ఈ టోర్నీకి సంబంధించి షెడ్యూల్‌ను బిసిసిఐ విడుదల చేసింది. ఆగస్టు 28న ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్ పోటీల్లో నార్త్‌జోన్‌తో ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్‌తో నార్త్ ఈస్ట్ జోన్ తలపడుతాయి. ఇక సెప్టెంబర్ 4 నుంచి ఏడు వరకు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. సౌత్ జోన్, వెస్ట్ జోన్ టీమ్‌లు నేరుగా సెమీస్‌కు అర్హత సాధించాయి. క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో విజయం సాధించి జట్లతో ఇది సెమీస్‌లో తలపడుతాయి. మరోవైపు దులీప్ ట్రోఫీ ఫైనల్ సమరం సెప్టెంబర్ 11 నుంచి 15 వరకు బెంగళూరు వేదికగా జరుగుతుంది.కాగా, దులీప్ ట్రోఫీకి సంబంధించిన క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు కూడా బెంగళూరులోనే జరుగనున్నాయి. బిసిసిఐ సెంటర్ ఫర్ ఎక్సెలెన్సీ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. కాగా, దులీప్ ట్రోఫీలో పాల్గొనే జట్లను ఇప్పటికే ప్రకటించారు. సౌత్ జోన్ టీమ్‌కు తిలక్ వర్మ, నార్త్ ఈస్ట్ జోన్‌కు జొనాథన్, సెంట్రల్ జోన్‌కు ధ్రువ్ జురెల్, ఈస్ట్ జోన్ అభిమన్యు ఈశ్వరన్, నార్త్‌జోన్ అంకిత్ కుమార్, వెస్ట్ జోన్‌కు శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.ప్రతిష్ఠాత్మమైన దులీప్ ట్రోఫీకి ఆగస్టు 28న తెరలేవనుంది. ఈ టోర్నీకి సంబంధించి షెడ్యూల్‌ను బిసిసిఐ విడుదల చేసింది. ఆగస్టు 28న ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్ పోటీల్లో నార్త్‌జోన్‌తో ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్‌తో నార్త్ ఈస్ట్ జోన్ తలపడుతాయి. ఇక సెప్టెంబర్ 4 నుంచి ఏడు వరకు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. సౌత్ జోన్, వెస్ట్ జోన్ టీమ్‌లు నేరుగా సెమీస్‌కు అర్హత సాధించాయి. క్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో విజయం సాధించి జట్లతో ఇది సెమీస్‌లో తలపడుతాయి. మరోవైపు దులీప్ ట్రోఫీ ఫైనల్ సమరం సెప్టెంబర్ 11 నుంచి 15 వరకు బెంగళూరు వేదికగా జరుగుతుంది. కాగా, దులీప్ ట్రోఫీకి సంబంధించిన క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు కూడా బెంగళూరులోనే జరుగనున్నాయి. బిసిసిఐ సెంటర్ ఫర్ ఎక్సెలెన్సీ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. కాగా, దులీప్ ట్రోఫీలో పాల్గొనే జట్లను ఇప్పటికే ప్రకటించారు. సౌత్ జోన్ టీమ్‌కు తిలక్ వర్మ, నార్త్ ఈస్ట్ జోన్‌కు జొనాథన్, సెంట్రల్ జోన్‌కు ధ్రువ్ జురెల్, ఈస్ట్ జోన్ అభిమన్యు ఈశ్వరన్, నార్త్‌జోన్ అంకిత్ కుమార్, వెస్ట్ జోన్‌కు శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

## క్రీడలు

# సరికొత్త చరిత్ర సృష్టించిన షకీబ్ అల్ హసన్



బంగ్లాదేశ్ ఆటగాళ్లలో ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్‌కి (%వాష్ట్రుఎిఅఎ-చాశ్రీ ఝుఖఅ%) మంచి ఫ్యాన్ బేస్ ఉంది. స్వదేశంలోనే కాదు ఇతర దేశాల్లోనూ అతన్ని ఇష్టపడతారు. అయితే తాజాగా షకీబ్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 2006 నుంచి టి-20 క్రికెట్ ఆడుతున్న షకీబ్.. ప్రస్తుతం జరుగుతున్న కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో అరుదైన ఘనత సాధించాడు. టి-20 ఫార్మాట్‌లో 7వేలం పరుగులు, 500ం వికెట్లు తీసిన ఆటగాడిగా అతను రికార్డు సృష్టించాడు.

ఈ లీగ్‌లో అంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ జట్టు తరఫున షకీబ్ (%వాష్ట్రుఎిఅఎ-చాశ్రీ ఝుఖఅ%) ఆడుతున్నాడు. సర్ వివ్ రిచర్డ్స్ స్టేడియంలో సెయింట్ కిట్స్ అండ్ నెవీస్ పైరెట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన షకీబ్ తన జట్టుకు విజయాన్ని అందించాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లలో కేవలం 11 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్టును కోలుకోలేని దెబ్బ తీశాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌లో 18 బంతులు ఎదురుకొని 25 పరుగులు చేశాడు. ఫలితంగా ఫాల్కన్స్ జట్టు 2 బంతులు మిగిలి ఉండగానే ఈ మ్యాచ్‌లో విజయం సాధించింది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన షకీబ్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.ఈ మ్యాచ్‌లో తీసిన మూడు వికెట్లతో టి20 క్రికెట్‌లో 500 వికెట్ల మైలురాయిని షకీబ్ చేరుకున్నాడు. రషీద్ ఖాన్, బ్రావో, నరైన్, ఇమ్రాన్ తాహిర్ తర్వాత ఈ రికార్డును చేరుకున్న ఐదో బౌలర్‌గా షకీబ్ నిలిచాడు. అంతేకాక.. పొట్టి ఫార్మాట్‌లో 500ం వికెట్లు, 7000ం పరుగులు తీసిన ఆటగాడిగా నిలిచాడు.

# పొగాకు కొనుగోళ్లు ఆగకూడదు - జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ




గుంటూరు, ఆగష్టు 26(లక్ష్యం న్యూస్):: గుంటూరు జిల్లాలో రైతుల దగ్గర నుంచి పొగాకు కొనుగోలు ఆగకూడదని ఇందుకు సంబంధించి, ప్రభుత్వం తో పాటు ప్రతి ప్రైవేట్ కంపెనీలు కూడా రైతుల దగ్గర కొనుగోలు చేయాలని ఆదేశించారు. మంగళవారం ఆయన డి. ఆర్. సి హాల్ లో హెచ్. డి. బి. ఆర్. జి పొగాకు కొనుగోలు చేస్తున్న ప్రయివేట్ కంపినీలు, రైతులు మరియు రైతు సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి హెచ్. డి. బి. ఆర్. జి పొగాకు కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక పై చర్చించారు. జిల్లా లో సుమారు 3985 మంది రైతులు పొగాకు సాగు చేశారని, ఇందులో 3375 మంది రైతులు ప్రభుత్వానికి అమ్మడానికి సీఎం ఆప్ నందు నమోదు చేసుకున్నారని, ఇప్పటివరకు 1614 మంది రైతులకు కొనుగోలు కొరకు షెడ్యూల్ ఇవ్వగా 1063 మంది రైతుల దగ్గర ప్రభుత్వం ఏపీ మార్క్ఫెడ్ ద్వారా 2200 టన్నులు కొనుగోలు చేసిందని, అలాగే ప్రైవేటు కంపెనీలు కూడాజిల్లా లో సుమారుగా 3500 టన్నులు కొనుగోలు చేశాయని, ప్రభుత్వం జిల్లా కు కేటాయించిన 2800 టన్నులు పొగాకు కు సంబందించి ఇప్పటికే రైతులు కు షెడ్యూల్ ఇచ్చారు కావున,ఇప్పుడు రైతుల దగ్గర మిగిలిన పొగాకును ప్రైవేటు కాంపిణీలు కొనడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి ఐత. నాగేశ్వరరావు మార్కెట్ జిల్లా మేనేజర్ తాటిగుట్ల. నరసింహా రెడ్డి గారు రైతులు, ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏ.కే.యూ ప్రాంగణంలో గణనాధుని మట్టి ప్రతిమలు పంపిణీ....

ఒంగోలు ఆగష్టు 26(లక్ష్యం న్యూస్)::కాలుష్య రహిత సమాజం కోసం అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణ రక్షణ కోసం పండిత పామరులు, విద్యావంతులు, ముఖ్యంగా యువతీ యువకులు ఇతోదికంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం అత్యంత వైభవంగా జరుగనున్న వినాయక చవితి మహా పర్వదినాన్ని పరష్కరించుకొని స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ హెడ్, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు సూచనల మేరకు విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ రహిత - రసాయన రహిత మట్టి ప్రతిమలను స్వంతంగా తయారు చేసి, యూనివర్సిటీ లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఉచితంగా అందుబాటు లో ఉంచారు. మంగళవారం సాయింత్రం 4 గంటల సమయంలో ఏ.కే.యూ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి చేతుల మీదుగా విశ్వ విద్యాలయం ఉద్యోగులకు, విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నిర్మలా మణి మాట్లాడుతూ కాలుష్య కోరల్లో చిక్కుకొని ఉన్న పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కెమిస్ట్రీ డిపార్టుమెంట్ విద్యార్థులు కుల,మతాలకు, లింగ బేధాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, మట్టి గణనాధుని విగ్రహాల తయారిలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ విధంగా చేయడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని కొంత మేరకు నివారించ కలిగే అవకాశం ఉ ఒదన్నారు. అతి తక్కువ సమయంలోనే గణనాధుని మట్టి ప్రతిమలను తయారు చేసి, పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన ఏ.కే.యూ కెమిస్ట్రీ డిపార్టుమెంట్ విద్యార్థిని విద్యార్థుల తోబాటు వారిని ప్రోత్సహించిన కెమిస్ట్రీ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా. ఈతముక్కల, జాస్మిన్ లను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ. డీన్ అకాడమిక్స్ విభాగం సమన్వయకర్త, సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి. వెంకట్రావు, ఐ.క్యూ.ఏ.సి అసిస్టెంట్ కో ఆర్డినేటర్, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ ఏ. అమృతవల్లి దేవి, కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు డాక్టర్ ఉబ్బా. ఈతముక్క, జాస్మిన్ లతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, ఎన్.

## ఏ.కే.యూ ప్రాంగణంలో గణనాధుని మట్టి ప్రతిమలు పంపిణీ....



ఒంగోలు ఆగష్టు 26(లక్ష్యం న్యూస్)::కాలుష్య రహిత సమాజం కోసం అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణ రక్షణ కోసం పండిత పామరులు, విద్యావంతులు, ముఖ్యంగా యువతీ యువకులు ఇతోదికంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం అత్యంత వైభవంగా జరుగనున్న వినాయక చవితి మహా పర్వదినాన్ని పరష్కరించుకొని స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ హెడ్, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు సూచనల మేరకు విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ రహిత - రసాయన రహిత మట్టి ప్రతిమలను స్వంతంగా తయారు చేసి, యూనివర్సిటీ లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఉచితంగా అందుబాటు లో ఉంచారు. మంగళవారం సాయింత్రం 4 గంటల సమయంలో ఏ.కే.యూ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి చేతుల మీదుగా విశ్వ విద్యాలయం ఉద్యోగులకు, విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నిర్మలా మణి మాట్లాడుతూ కాలుష్య కోరల్లో చిక్కుకొని ఉన్న పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కెమిస్ట్రీ డిపార్టుమెంట్ విద్యార్థులు కుల,మతాలకు, లింగ బేధాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, మట్టి గణనాధుని విగ్రహాల తయారిలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ విధంగా చేయడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని కొంత మేరకు నివారించ కలిగే అవకాశం ఉందన్నారు. అతి తక్కువ సమయంలోనే గణనాధుని మట్టి ప్రతిమలను తయారు చేసి, పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన ఏ.కే.యూ కెమిస్ట్రీ డిపార్టుమెంట్ విద్యార్థిని విద్యార్థుల తోబాటు వారిని ప్రోత్సహించిన కెమిస్ట్రీ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా. ఈతముక్కల, జాస్మిన్ లను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ. డీన్ అకాడమిక్స్ విభాగం సమన్వయకర్త, సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి. వెంకట్రావు, ఐ.క్యూ.ఏ.సి అసిస్టెంట్ కో ఆర్డినేటర్, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ ఏ. అమృతవల్లి దేవి, కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు డాక్టర్ ఉబ్బా. ఈతముక్క, జాస్మిన్ లతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, ఎన్. ఎస్.ఎస్. వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన బి.పి.మండల్ కేసన శంకరరావు



మంగళగిరి ఆగష్టు 26(లక్ష్యం న్యూస్):: అనాదిగా సామాజిక అన్యాయానికి గురైన వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీల జీవితాలలో వెలుగులు నింపిన, బడుగుల ఆరాధ్య దైవం బి.పి. మండల్ అంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. ఆగష్టు 25,బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి సందర్భంగా, స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటానికి పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి,స్వీట్లు పంచుకుంటూ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ, మండల్, బీహార్ లోని మధేపురాకు చెందిన ఓ భూస్వామ్య యాదవ కుటుంబ బిహారిలాల్ మండల్-సీతాపతి మండల్ దంపతులకు జన్మించారు. వారు ధనస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ,తన జీవితకాలమంతా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే కృషి చేశారన్నారు. సోషలిస్టు భావజాలంతో పలు రాజకీయ పార్టీలలో పనిచేసి, పలుమార్లు ఎమ్మెల్యేగా,ఎంపీగా పేదలు-బడుగులకు సేవ చేశారన్నారు . 1968లో బీహార్ కు 7వ ముఖ్యమంత్రిగా, తన మంత్రివర్గంలో మొట్టమొదటిసారిగా అట్టడుగు వర్గాలకు చెందిన ఓబీసీలకు పెద్దపీట వేశారన్నారు. తన ఓబీసీ వర్గాలకు అన్యాయం జరుగుతుందన్న కారణంతో తన సీఎం పదవిని కూడా తృణప్రాయంగా త్యజించిన గొప్ప నాయకుడు వారన్నారు.వీరు మంచి పార్లమెంటేరియన్ గా, 2 వ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా పర్యటించి,ఓబీసీల జీవన స్థితిగతులను అధ్యయనం చేసి, వారి సాధికారితకు ప్రతిపాదించిన 42 సిఫారసులతో ఆనాటి రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ కు నివేదిక సమర్పించారన్నారు. మండల్ కమిషన్ నివేదికను ఒక దశాబ్దం పాటు ఇందిరాగాంధీ అటకెక్కించినప్పటికీ,ప్రధాని వీ.పీ. సింగ్ విద్య-ఉద్యోగాలలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,మండల్ సిఫారసులను అమలు జరిపారన్నారు. దీనితో దేశవ్యాప్తంగా ఎందరో నిరుద్యోగ ఓబీసీ యువత మేలు పొందారన్నారు. బి.పి.మండల్ తన సిఫారసులలో జనాభాలో సగభాగంగా ఉన్న ఓబీసీల తో పాటు, ఓబీసీ మహిళలకు కూడా చట్టసభలలో రిజర్వేషన్లు ఉండాలని ప్రతిపాదించారన్నారు. అందుకే బిపి మండల్ స్ఫూర్తితో వారి ఆశయాల సాధన కోసం చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్లివ్వాలని,33 శాతం మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్- కోటానిస్తూ చట్ట సవరణ చేసి అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్లతో గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. అలాగే మిగిలిన 40 మండల్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు జరపాలని,ఇలా ఓబీసీల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఓబీసీ సంఘాల నాయకులతో పాటు మొత్తం ఓబీసీ సమాజం నడుం బిగించి పోరాడాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ జయంతి వేడుకలలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, సీనియర్ బీసీ నాయకులు కేసన కోటేశ్వరరావు,వాకా వెంకటేశ్వరరావు,ఏ.శ్రీనివాస్, జంజనం వరప్రసాద్, దానా గౌడ్, యువజన నాయకులు సిరాజ్,శివ, గోపి, నాగబాబు పలువురు బీసీ నాయకులు పాల్గొని మండల్ కు ఘనంగా నివాళులర్పించారు.

# కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల ఎంపిక



మంగళగిరి ఆగస్టు 26 ( లక్ష్యం న్యూస్) మంగళగిరి నియోజకవర్గంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యుల ఎంపికలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర ప్రధాన పర్యవేక్షకులుగా హాజరయ్యారు. మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు అన్నవరపు ప్రభాకర్ నేతృత్వంలో, కమిటీ సభ్యుల సమగ్ర ఆమోదంతో సభ్యుల ఎంపిక ప్రక్రియ చేపట్టబడింది. ఈ సందర్భంలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా పత్తేపరపు శివప్రసాద్, జిల్లా కమిటీ సభ్యునిగా బాపనపల్లి శివరామ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని సంఘం నాయకులు ప్రకటించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు సంఘ అభివృద్ధి, సంఘటిత శక్తి బలోపేతం, యువత మరియు మహిళల సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సంకల్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య మాట్లాడుతూ"మంగళగిరి నియోజకవర్గంలోని కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం మండల కమిటీ, మహిళా కమిటీ, యువజన కమిటీతో పాటు అన్ని కుమ్మర కుటుంబ సభ్యులకు ఈ ఎంపిక వివరాలు అధికారికంగా తెలియజేయబడినాయి. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యుల ఆధ్వర్యంలో సంఘం మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాము అని అన్నారు.

# పోలీసులు విధి నిర్వహణే కాదు, నిజాయితీకి కూడా నిలువెత్తు నిదర్శనం



పెందుర్తి లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 26.విశాఖపట్నం : పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ డి వి కే స్వామి, పోలీస్ స్టేషన్ వెనుక ఆసుపత్రికి వెళ్ళే దారిలో ఒక పర్సును గుర్తించారు. ఆ పర్సులో యజమాని వ్యక్తిగత పత్రాలు మరియు సుమారు ₹5,200 నగదు ఉన్నాయి.
సదరు విషయాన్ని వెంటనే ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తెలియజేసి, వారి సూచనల మేరకు ఎస్సై భాస్కర రావు సమక్షంలో పర్సు యజమాని నుడగల నాగమల్లేశ్వరరావు నాయుడు తోట, పెందుర్తి వారికి సురక్షితంగా అప్పగించారు.పర్సు అందుకున్న నాగమల్లేశ్వరరావు , "పోలీసులు ఎంతో బాధ్యతతో, నిబద్ధతతో నా పర్సును నాకు తిరిగి అందజేయడం అభినందనీయం. ఇది పోలీసుల నిజాయితీకి చక్కటి ఉదాహరణ" అంటూ కృతజ్ఞతలు తెలిపారు.పెందుర్తి పోలీసులు ప్రజల ఆస్తి, భద్రతపై ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తూ, తమ సేవలను నిజాయితీగా కొనసాగిస్తున్నారని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.

## పెదవడ్లపూడి లో రూ. 4,50,000 విలువైన ఎల్వోసీ చెక్కు అందజేత

## బాధితుని ఇంటికి వెళ్లి చెక్కు అందజేసిన నాయకులు



మంగళగిరి ఆగస్టు 26 ( లక్ష్యం న్యూస్)అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి మండలం, పెదవడ్లపూడి కి చెందిన ముసునూరి గోపాలరావు కు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజురైంది. టీడీపీ నాయకులు బాధితుని ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్,మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్,జాలాది సందీప్, మొద్దుకూరి రమేష్, బొర్రా శ్రీకాంత్,కొప్పాక ఓంకార్, గుంటూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

**తాత్కాలిక ఆనందాలతో భవిష్యత్తు పాడు చేసుకోవద్దు.**

**ఏయువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.**

**ఏ గణేష్ నిమజ్జనంలో డీజీలు అనుమతి లేదు .**

**ఏసాంప్రదాయ బద్ధంగా తీన్మార్ కోలాటాలు తో**

**పండుగ చేసుకోవాలని విజ్ఞప్తి.**

**ఏ పండుగ సందర్భంగా ఒకరిని ఒకరు విభేదించుకోరాదు.**



మంగళగిరి ఆగస్టు 26 ( లక్ష్యం న్యూస్) మంగళగిరి మండలం, ఎర్రబాలెం గ్రామం నందు అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) గారు మరియు నార్త్ డిఎస్పి శ్రీ మురళీకృష్ణ గారు, మంగళగిరి రూరల్ సిఐ. శ్రీ వై. శ్రీనివాస్ గారు మరియు మంగళగిరి రూరల్ పోలీసులు ఎర్రబాలెం గ్రామం నందు వినాయక చవితి ఉత్సవం మరియు నిమజ్జనంలో భాగంగా ఎలాంటి గొడవలు గాని అల్లర్లు గాని పాల్పడు రాదని ,ఒకరినొకరు పరస్పరం గౌరవించుకుంటూ శాంతి యుతంగా సాంప్రదాయ బద్ధంగా పండుగ వాతావరణం చేసుకోవాలని మరియు విగ్రహాల వద్ద ప్రతి ఒక్కరూ రౌండ్ ద క్లాక్ 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు మండపాల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారి అనుమతి తీసుకోవాలని, అదేవిధంగా ఫైర్ డిపార్ట్మెంట్ వారి యొక్క అనుమతులు వగైరాలతో ఉండి జాగ్రత్తగా దేవుని కార్యక్రమం జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ఉండాలని, ముఖ్యంగా యువతను ఉద్దేశించి గొడవలు గొడవలకు పాల్పల రాదని తెలియజేయడమైనది.

# భారతరత్న మదర్ థెరీసాకు డాక్టర్ భార్గవరెడ్డి ఘన నివాళులు



సత్తెనపల్లి,ఆగస్ట్ 26(లక్ష్యం న్యూస్): మదర్ థెరీసాకు నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల.. భారతరత్న మదర్ థెరీసా జయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి... ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల ఎంపీపీ మారూరి పద్మావతి రామలింగారెడ్డి (చిన్న) , జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఇందూరి నర్సింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ కొత్తపల్లి ప్రసాద్ , రుసుం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO